క్లుప్తంగా

ముగిసిన సప్తాహం



శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రామన్న

జైనథ్: మండలంలోని మేడిగూడ గ్రామంలో బాజీరావ్ బాబా సప్తాహం ముగింపు వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బాబా ఆలయంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బాబా చిత్రపటాన్ని బంతిపూలతో అలంకరించిన పల్లకిలో ప్రతిష్ఠించి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో ముందుకుసాగగా.. భక్తులు భజనలు, కీర్తనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ప్రత్యేక పూజలు చేశారు.

తైబజార్ వేలం

గుడిహత్నూర్: మండల కేంద్రంలో ప్రతీ శుక్రవారం నిర్వహించే తైబజార్‌కు శనివారం వేలం నిర్వహించారు. ఈసారి రూ.5 లక్షలు పలకడంతో పంచాయతీకి మంచి ఆదాయం లభించింది. వేలంలో ఐదుగురు వ్యాపారులు పాల్గొనగా.. జిల్లా కేంద్రానికి చెందిన రాథోడ్ నారాయణ దక్కించుకున్నాడు. సర్పంచ్ జాదవ్ సునీతారమేశ్, ఎంపీవో లింగయ్య, కార్యదర్శి రాందాస్, కారోబారి అమీన్ అలీ, వ్యాపారులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డీసెట్ (టీటీసీ) శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏబీవీపీ కన్వీనర్ కార్తీక్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలో డీసెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. గత 26 సంవత్సరాలుగా ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10 నుంచి ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక్ చౌక్‌లో గల శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు 93811 47410, 95021 40073 సంప్రదించాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో

సిరికొండ: మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆదిలాబాద్ ఆర్డీవో రాథోడ్ రమేశ్ సందర్శించారు. తహసీల్దార్, అధికారులు ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన శ్రీరామనవమి ఉత్సవాలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాముని విశిష్టతను గురించి ప్రవచనకర్త సురేఖ జోషి ప్రవచనాలు వినిపించారు. శ్రీరామ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మార్చి 23 నుంచి 31 వరకు ఆయా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని భక్త బృందం సభ్యులు వందన తెలిపారు. కార్యక్రమంలో భారతి, లక్ష్మి, సువర్చల, కవిత గిరిధర్ రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి

బోథ్: ఇచ్చోడ మండలంలోని జామిడి గ్రామంలో ఏప్రిల్ 9న నిర్వహించే బౌద్ధ మహాసభలను విజయవంతం చేయాలని బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు పాటిల్ అమృత్‌రావ్ పాటి ల్ కోరారు. శనివారం మండలంలోని సొనాల గ్రామంలో సభకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. బౌద్ధులు, దళితులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బౌద్ధ జాగరణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పిస్తాం



తాగునీటిని అందిస్తున్న డిపో మేనేజర్

ఆదిలాబాద్: ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో రిఫ్రిజిరేటర్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ ఇంజనీర్ రా జేందర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు శకుంతల, రాములు, శ్రీరామ్, డీఎంవో సూపరింటెండెంట్ విలాస్, ఓపీఆర్‌ఎస్ ఇన్‌చార్జి హుస్సేన్ పాల్గొన్నారు.

చల్లని ఉపశమనం..

- శీతలపానియాలకు గిరాకీ
- కిటకిటలాడుతున్న జ్యూస్ సెంటర్లు, ఐస్‌క్రీం పార్లర్లు

కైలాస్‌నగర్: ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటలు దాటితే చాలు జనం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. తప్పని పరిస్థితుల్లో బయటకు వెళితే భానుడి ప్రభావంతో తీరని దాహం వేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాల వైపు చూస్తున్నారు. పండ్ల రసాలు, చెరుకు జ్యూస్ వంటి వాటిపై మక్కువ చూపుతున్నారు. ప్రజల డిమాండ్ కనుగుణంగానే జిల్లా కేంద్రంలో జ్యూస్ సెంటర్లు వెలిశాయి. బస్టాండ్, కలెక్టర్ చౌక్, స్టేడియం, పార్కు, ఎన్టీఆర్ చౌక్ ప్రాంతాల్లో జ్యూస్ సెంటర్లు ఏర్పాటు చేశారు. వీటిల్లో ద్రాక్ష, కర్బూజ, ఆపిల్, ఆరెంజ్, మామిడి, పైనాపిల్ జ్యూస్, ఫ్రూట్‌సలాడ్, లస్సీని విక్రయిస్తున్నారు. రూ.20 నుంచి రూ. 90 వరకు విక్రయిస్తున్నారు. అలాగే ఐస్‌క్రీంలకు సైతం డిమాండ్ పెరుగుతోంది. వివిధ ఫ్లేవర్లతో కూడిన ఐస్‌క్రీంలను వ్యాపారులు అందుబాటులో ఉంచుతున్నారు.



ఐస్ క్రీం తింటున్న జనం





డ్రైఫ్రూట్స్ లస్సీ

గిరాకీ పెరిగింది

నెల రోజుల కిందట జ్యూస్ సెంటర్ ఏర్పాటు చేశాం. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో జ్యూస్‌లను తాగేందుకు జనం ఆసక్తి చూపుతున్నారు. వాటి విక్రయాలు సైతం జోరుగానే సాగుతున్నాయి. ప్రజల అవసరాలకనుగుణంగా అన్ని రకాల పండ్ల జ్యూస్‌లను అందుబాటులో ఉంచాం.

– మజా అలీ, వ్యాపారి

వ్యాపారం బాగుంది



జ్యూస్ సెంటర్‌ను ఏడాది పాటు నడిపిస్తాం. అయితే వేసవిలోనే ఎక్కువగా వ్యాపారం జరుగుతుంది. ఎండల తీవ్రత పెరిగే కొద్దీ షాపుకు వచ్చే ప్రజల రద్దీ పెరుగుతుంది. పండ్ల రసాలతో పాటు డ్రైఫ్రూట్స్‌తో కూడిన ఐస్‌క్రీంను విక్రయిస్తాం. అన్ని రకాల ఐస్‌క్రీలను అందుబాటులో ఉంచుతున్నాం. ప్రస్తుతం వ్యాపారం బాగుంది.

– రాజు, బాదంజ్యూస్ సెంటర్ యజమాని

పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

జైనథ్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే స్వగ్రామమైన దీపాయిగూడలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు ధీటుగా విద్యాబోధన అందిస్తున్నామన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, సర్పంచ్ బొల్లి గంగన్న, ప్రధానోపాధ్యాయులు రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

కైలాస్‌నగర్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా గ్రామ సమీపంలోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ఏర్పాటు ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పలువురికి ఫ్రూట్స్ తినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, బీఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి అశ్రాఫ్, మైనార్టీ అధ్యక్షుడు సలీం పాషా, కోఆప్షన్ సభ్యులు ఏజాజ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి



మాట్లాడుతున్న మాడవార్ హరీశ్

బేల: పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్స్, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో నాయకులు నార్లవార్ అజయ్, ప్రీతం, సచిన్, తరుణ్, బాలాజీ, మనోజ్‌రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని ఏర్పాట్లు చేయాలి

ఎదులాపురం: పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసం సచిన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎండ అధికంగా ఉన్నందున తాగునీరు, బస్సు సౌకర్యం లేని గ్రామాల బస్సులు నడపాలన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ(ఆపరేషన్స్) రాములు నాయక్

బోథ్: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆపరేషన్స్ డిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. శనివారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొచ్చరలో గ్రామస్తులకు డయల్ 100 ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. యువకులు మత్తు పదార్థాలు సేవించొద్దని సూచించారు. గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించేందుకు యువకులు ముందుండాలని అన్నారు. అన్ని విధాల పోలీసులు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్, ఎస్సై రవీందర్, సర్పంచ్ మల్లేశ్, దివాకర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన



థియేటర్ వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఆదిలాబాద్‌టౌన్: దసరా సినిమాలో సన్నివేశాలు తమ మనోభావాలను కించపర్చేలా ఉన్నాయని అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మహేశ్వరీ థియేటర్‌లో సినిమా ప్రదర్శిస్తుండగా నిరసన తెలిపారు. సినిమా డైరెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సినిమాలో హీరోయిన్‌కు అంగన్‌వాడీ పాత్ర ఇచ్చారని, అందులో ఆమె కోడిగుడ్లు అమ్ముకుంటున్నట్లు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మీరా, మధుమాల, కుశ్వర్ద, సుభద్ర పాల్గొన్నారు.

పోషకాహార లోప నివారణే లక్ష్యం

ఆదిలాబాద్: పోషకాహార లోప నివారణే లక్ష్యంగా పోషణ్ పక్వాడ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సీడీపీవో వనజ అన్నారు. జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్ కాలనీలోని అంగన్‌వాడీ 7లో అంగన్‌వాడీలతో ప్రతిజ్ఞ చే యించారు. కార్యక్రమంలో భుక్తాపూర్ సెక్టార్ లోని అంగన్‌వాడీ టీచర్లు మీనాక్షి, అనిత, జ్యోతి, సంగీత, రూప, రేఖ, కవిత పాల్గొన్నారు.

ఉపాధి పనులు పకడ్బందీగా చేపట్టాలి



మొక్కలను పరిశీలిస్తున్న ఎస్‌పీఎం కృష్ణమూర్తి

బజార్‌హత్నూర్: ఉపాధిహామీ పనులను పకడ్బందీగా చేపట్టాలని కమిషన్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేకాధికారి ఎస్‌పీఎం కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండలంలోని భూతాయి, చందునాయక్‌తండా, బజార్‌హత్నూర్‌లలో ఇరిగేషన్ కాలువలు, నర్సరీలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. నర్సరీలో మొక్కల పెంపకం, కాలువల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ కృష్ణరావ్, ఎంపీడీవో కృష్ణరావ్, ఈజీఎస్ ఏపీఎం శ్రీనివాస్, సర్పంచులు లావణ్య, అనిత, పంచాయతీ కార్యదర్శులు సునీల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్లాంటేషన్ సందర్శన

బోథ్: మండలంలోని కరత్వాడ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన ప్లాంటేషన్‌ను హైదరాబాద్ నుంచి వచ్చిన ఉపాధిహామీ ప్రత్యేకాధికారి కృష్ణమూర్తి, ఏపీడీ కృష్ణరావులు శనివారం పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొక్కల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీరోజు క్రమం తప్పకుండా నీరు అందించాలన్నారు. కార్యక్రమంలో కరత్వాడ సర్పంచ్ సింధు విశ్వేశ్వర్, ఎంపీడీవో లక్ష్మణ్, బోథ్ ఈవో అంజయ్య, టీఏ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి నస్రీన్ సుల్తాన్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రైతులు, గ్రామస్తులు

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామానికి చెందిన రైతులు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సన్మానించారు. పొన్నారి గ్రామం నుంచి బండల్‌నాగాపూర్ అనుసంధానంగా బీటీరోడ్డు నిర్మాణానికి రూ.3.37 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు సత్కారించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, రఘు, లింగారెడ్డి, లక్ష్మణ్, తిరుపతి పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఇచ్చోడ: సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల కేంద్రంలోని ఏటీడీవో కార్యాలయంలో సీఆర్టీల సంఘం నాయకులు శనివారం క్షీరాభిషేకం చేశారు. సీఆర్టీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ జాదవ్ వినంత్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాల్లో పనిచేస్తున్న సీఆర్టీలకు 12 నెలల వేతనాలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేతనాల విడుదలకు కృషి చేసిన గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సోమేశ్వర్, పెద్ది శ్రీనివాస్, కిరణ్‌కుమార్, సింగన్న, ఆత్మరాం, శంకర్ భూమేశ్, జోర్‌సింగ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి హుస్సేన్

బోథ్: చట్టాలపై అవగాహన ఉండాలని బోథ్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి హుస్సేన్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిప్పల్‌ధరి గ్రామంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు., వరకట్న నిషేధం, విద్యా హక్కు చట్టం, బాల్యవివాహాలు, మోటారు చట్టాలు, సైబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్, న్యాయవాదులు విజయ్ కుమార్, కోర్టు సూపరింటెండెంట్ శేఖర్ రెడ్డి, కానిస్టేబుల్ విజయ్, స్రవంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాంసి: మహిళా చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై సునీత అన్నారు. శనివారం మండలంలోని బండల్ నాగాపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల విద్యాలయంలో అవగాహన కల్పించారు. ఎవరైనా ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించడం, ఇబ్బందులకు గురిచేస్తే 100 డయల్‌కు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై లాల్‌సింగ్ నాయక్, ఏఎస్సై కేశవ్ స్వామి, పాఠశాల ప్రత్యేకాధికారి సమత, సిబ్బంది పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'



గ్రామస్తులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇంద్రవెల్లి: గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు పుర్క బాపురావ్ ఆరోపించారు. శనివారం మండలంలోని జాలంసింగ్‌తండా గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని, రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని, సీసీరోడ్లు, మురుగు కాలువలు లేవన్నారు. రేఖానాయక్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా.. ఎలాంటి ఉపయోగం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెందోర్ రఘునాథ్, సునీల్, సిరోజద్దిన్, కుమ్ర ముత్తు, టెకం సోనేరావ్, సిడాం భీంరావ్, కుమ్ర రాము, మానిక్‌రావ్, మారుతి పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకోవాలని దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు యూనీస్ అక్బానీ, కౌన్సిలర్ బండారి సతీష్ కోరారు. శనివారం స్థానిక భుక్తాపూర్‌లోని మహాప్రజ్ఞా బుద్ధ విహార్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. గౌతమ బుద్ధుడి విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. 14న జరిగే అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రతివార్డు నుంచి బౌద్ధ ఉపాసక, ఉపాసికులు పార్టీలకతీతంగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రత్నజాడే ప్రజ్ఞాకుమార్, రత్నజాడే ఉదయ్‌కుమార్, దుర్వా ఛాయబాయి, అర్చన, శీలాబాయి, రాంబాయి పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

బేల: మహనీయుల జయంతిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కదరపు ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. బేలలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో జయంతికి వచ్చే ప్రజలకు భోజన వసతి కల్పించాలని కోరారు. అలాగే అంబేద్కర్ జయంతికి కూడా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ సర్వరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కె. అంకుష్, ప్రధాన కార్యదర్శి యమ్మర్ల గణేశ్, సునీల్, జితేందర్, రాకేశ్, భూమన్న, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

12 రకాల సరుకులు అందించాలి

ఎదులాపురం: రేషన్ షాపుల ద్వారా ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన పోరాటాన్ని జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర నాయకులు ఆత్రం వినోద్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు జగన్ సింగ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్‌ను శనివారం జిల్లా కేంద్రంలోని విడుదల చేశారు. ఒక్కొక్కరికి 10 కేజీలు సన్న బియ్యం, వంట నూనె, కంది పప్పు, పెసర పప్పు, గోధుమ పిండి, పంచదార, టీ పొడి, ఉప్పు, పసుపు, కారం, చింత పండు, పల్లీలు, సబ్బులు అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయికిరణ్, కోరింగ రవీందర్, అశోక్, సిడం సాయికుమార్, రజినీకాంత్, రవి, గజానంద్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు తెలంగాణ రచయితల సమావేశం

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ రచయితల వేదిక జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రంలో నిర్వహించనున్నట్లు వేదిక జిల్లా కన్వీనర్ భూమన్న ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు జరిగే సమావేశానికి సాహితీ వేత్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

జైనథ్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 135 మంది విద్యార్థులకు పాఠశాల పీడీ దయానంద్ పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ కొడిచర్ల సుదర్శన్, ప్రధానోపాధ్యాయులు మద్ది లస్మన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

గుడిహత్నూర్: మండలంలోని టాకీగూడకు చెందిన బీజేపీ కార్యకర్త మదినే కృష్ణ గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్ బాధితుడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్, సంబాజీ చాటే, సురేశ్, పరమేశ్వర్, ద్రోణాచారి, బాలాజీ, గోవింద్ పాల్గొన్నారు.

ఆధార్‌కార్డుకు ఫోన్ నంబర్ లింక్ చేసుకోవాలి

నేరడిగొండ: ధరణికి సంబంధించి (రిజిస్ట్రేషన్) కోసం రైతులు ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్‌ను లింక్ చేసుకోవాలని తహసీల్దార్ పవన్‌చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. భూమి కొనుగోలు చేసి తమ పేరిట చేసుకునే వారు తప్పనిసరిగా లింక్ చేయాలని, లేనియెడల భూమి రిజిస్ట్రేషన్ చేయడం జరగదన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

పరామర్శ

నేరడిగొండ: మండల కేంద్రానికి చెందిన టీచర్ గోడం జ్యోతిరామ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన ఆయనను తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ శనివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని మనోధైర్యాన్ని ఇచ్చారు.

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామంలో ఎరగట్ల మోహన్ సోదరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ మాజీ ఎంపీ గోడం నగేశ్ శనివారం మోహన్‌ను పరామర్శించారు. అనంతరం గులాబ్‌తండా సర్పంచ్ విద్యాసాగరా తండ్రి హరిసింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయనను పరామర్శించారు. ఆయన వెంట తాంసి జెడ్పీటీసీ తాటిపల్లి రాజు, ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్నయాదవ్, నానం రమణ, అల్కే గణేశ్, నారాయణ, చంద్రకాంత్, రవీంద్రచారి, మర్గె రమణ, భోజారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిదానం అభివృద్ధికి నిధులు

బోథ్: మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిదానం అభివృద్ధికి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రూ. 3 లక్షల 50 వేలు నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ సురేందర్ యాదవ్ పేర్కొన్నారు. కాగా శనివారం హనుమాన్ దీక్ష స్వాములను కలిసి సన్నిదానంలో రెండు ఫ్యాన్లు అందించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.